**తెలంగాణ ప్రభుత్వం**

# తూనికల కొలతల శాఖ కార్యాలయం

**గాంధీనగర్, హైదరాబాద్ - 500080**

పత్రిక ప్రకటన : తేదీ : **03-08-2018**

## థియేటర్లు, మల్టీప్లెక్స్‌లలో అధిక ధరలపై
## తూనికల కొలతల శాఖకు ఫిర్యాదుల వెల్లువ
## రెండు రోజుల్లో రెండు వందల ఫిర్యాదులు
## రెండోరోజూ కొనసాగిన తనిఖీలు
## 34 కేసులు నమోదు

థియేటర్లు, మల్టీప్లెక్స్‌లలో ఎంఆర్‌పీకి మించి ధరలు వసూలు చేస్తున్నారని వినియోగదారుల నుండి తూనికల కొలతల శాఖకు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా మల్టీప్లెక్స్‌లపై ఎక్కువగా ఫిర్యాదులు అందుతున్నాయి.

తూనికల కొలతల శాఖ నిబంధనలు పాటించకుండా ఎంఆర్‌పికి మించి ధరలు వసూలు చేస్తే వాట్సప్ నంబర్ 7330774444, టోల్ ఫ్రీ నంబర్ 180042500333లపై వినియోగదారులు ఫిర్యాదు చేయాలని తూనికల కొలతల శాఖ సూచించింది.

దీంతో గడిచిన రెండు రోజులుగా వాట్సప్, టోల్ ఫ్రీ నంబర్‌కు వినియోగదారుల నుంచి దాదాపు 200 ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదులను కూడా దృష్టిలో ఉంచుకుని తూనికల కొలతల శాఖ ప్రత్యేక బృందాలు రెండో రోజు కూడా తనిఖీలు నిర్వహించాయి.

గ్రేటర్ హైదరాబాద్, ఎచ్ఎండిఎ పరిధిలోని 28 మల్టీప్లెక్స్‌లకు గాను మొదటిరోజు, 20 మల్టీప్లెక్స్‌లలో తనిఖీలు నిర్వహించి, 18 వాటిల్లో 54 కేసులు నమోదు చేసింది.

రెండో రోజు, శుక్రవారం నాడు మిగిలిన 8 మల్టీప్లెక్స్‌ల్లో తూనికల కొలతల శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన 6 మల్టీప్లెక్స్‌లపై 19 కేసులు నమోదు చేశారు.

1) హైదరాబాద్ సెంట్రల్ పీవీఆర్-3, 2) ఐనాక్స్ ఇన్‌ఆర్బిట్ మాల్ హైటెక్ సిటీ-4, 3) సినీ పోలీస్ శంషాబాద్-4, 4) ఏషియన్ సినిమా అత్తాపూర్-2, 5) ఏషియన్ లక్ష్మీకళ మూసాపేట్-2, 6) ఆర్.కె. సినిమా బంజారాహిల్స్-4.

21 సాధారణ సింగిల్ స్క్రీన్ థియేటర్లలో తనిఖీలు నిర్వహించి, 14 థియేటర్లపై 15 కేసులు నమోదు చేశారు. ఏడు థియేటర్లలో తూనికల కొలతల శాఖ ఇటీవల జారీచేసిన ఉత్తర్వులను పక్కాగా అమలు చేస్తున్నారు.

కర్మన్‌ఘాట్‌లోని శ్రీలక్ష్మి, ఇంద్ర–నాగేంద్ర, దిల్‌సుఖ్‌నగర్‌లో–వెంకటాద్రి, కొణార్క్, మెగా, ఏషియన్ శివగంగ, మల్లాపూర్‌లో–రాఘవేంద్ర, కాప్రా–శారదా, నాచారంలో–వైజయంతి, ఆర్‌సీటీఎక్స్ రోడ్–సంధ్య 70, సంధ్య 35, సుదర్శన్ 35, దేవి, మియాపూర్–సాయిరంగ థియేటర్లలో తనిఖీలు నిర్వహించింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడంతో ఆయా థియేటర్లపై కేసులు నమోదు చేశారు.

---

తూనికల కొలతల శాఖ కార్యాలయం నుంచి జారీచేయబడినది